# నిర్గమ కాండము 30వ అధ్యాయము

## పరిమళద్రవ్యముల ధూప వేదిక

1 మరియు ధూపము వేయుటకు నీవు ఒక వేదికను చేయవలెను. తుమ్మకఱ్ఱతో దాని చేయవలెను. 2 దాని పొడుగు ఒక మూర దాని వెడల్పు ఒక మూర. అది చచ్చౌకముగా నుండవలెను. దాని యెత్తు రెండు మూరలు దాని కొమ్ములు దానితో ఏకాండమై యుండవలెను. 3 దాని పైభాగమునకును దాని నాలుగు ప్రక్కలకును దాని కొమ్ములకును మేలిమి బంగారురేకులు పొదిగించి దానికి చుట్టు బంగారు జవను చేయవలెను. 4 దాని జవకు దిగువను దానికి రెండు బంగారు ఉంగరములు చేయవలెను; దాని రెండు ప్రక్కల యందలి దాని రెండు మూలలమీద వాటిని ఉంచవలెను. 5 అవి దాని మోయు మోతకఱ్ఱలకు స్థలములు. ఆ మోతకఱ్ఱలను తుమ్మకఱ్ఱతో చేసి వాటికి బంగారురేకు పొదిగింపవలెను. 6 సాక్ష్యపు మందసము నొద్దనుండి అడ్డతెర యెదుట, అనగా శాసనముల మీది కరుణాపీఠము నెదుట నీవు దానిని ఉంచవలెను; అక్కడ నేను నిన్ను కలిసికొందును. 7అహరోను ప్రతిదినము ప్రొద్దున దానిమీద పరిమళద్రవ్యముల ధూపము వేయవలెను. అతడు ప్రదీపములను చక్కపరచునప్పుడు దానిమీద ఆ ధూపము వేయవలెను. 8 మరియు సాయంకాలమందు అహరోను ప్రదీపములను వెలిగించునప్పుడు దానిమీద ధూపము వేయవలెను. అది మీ తరతరములకు యెహోవా సన్నిధిని నిత్యమైన ధూపము 9 మీరు దాని మీద అన్యధూపమునైనను దహనబలి సంబంధమైన ద్రవ్యమునైనను నైవేద్యమునైనను అర్పింపకూడదు; పానీయమునైనను దానిమీద పోయకూడదు. 10 మరియు అహరోను సంవత్సరమున కొకసారి ప్రాయశ్చితార్థమైన పాపపరిహారార్థబలి రక్తమువలన దాని కొమ్ముల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. మీ తరతరములకు సంవత్సరమునకు ఒకసారి అతడు దాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. అది యెహోవాకు అతి పరిశుద్ధమైనది.

**Exodus 30;*The altar of incense.*** 30:1 And thou shalt make an altar to burn incense upon: *of* shittim wood shalt thou make it. 30:2 A cubit *shall be* the length thereof, and a cubit the breadth thereof; foursquare shall it be: and two cubits *shall be* the height thereof: the horns thereof *shall be* of the same. 30:3 And thou shalt overlay it with pure gold, the top thereof, and the sides thereof round about, and the horns thereof; and thou shalt make unto it a crown of gold round about. 30:4 And two golden rings shalt thou make to it under the crown of it, by the two corners thereof, upon the two sides of it shalt thou make *it;* and they shall be for places for the staves to bear it withal. 30:5 And thou shalt make the staves *of* shittim wood, and overlay them with gold. 30:6 And thou shalt put it before the vail that *is* by the ark of the testimony, before the mercy seat that *is* over the testimony, where I will meet with thee. 30:7 And Aaron shall burn thereon sweet incense every morning: when he dresseth the lamps, he shall burn incense upon it. 30:8 And when Aaron lighteth the lamps at even, he shall burn incense upon it, a perpetual incense before the LORD throughout your generations. 30:9 Ye shall offer no strange incense thereon, nor burnt sacrifice, nor meat offering; neither shall ye pour drink offering thereon. 30:10 And Aaron shall make an atonement upon the horns of it once in a year with the blood of the sin offering of atonements: once in the year shall he make atonement upon it throughout your generations: it *is* most holy unto the LORD.

## ప్రాణపరిక్రయ ధనము

11మరియు యెహోవా మోషేతో ఇట్లనెను – 12 నీవు ఇశ్రాయేలీయులను లెక్కింపవలెను. వారు లెక్కింపబడు వేళకు ప్రతివాడు యెహోవాకు తన ప్రాణపరిక్రయ ధనము నిచ్చుకొనవలెను. అలాగు చేసినయెడల నీవు వారిని లెక్కించునపుడు వారిలో ఏ తెగులును పుట్టదు. 13 వారు ఇయ్యవలసినది ఏమనగా, లెక్కింపబడినవారిలో చేరు ప్రతివాడును పరిశుద్ధస్థలము యొక్క తులమునుబట్టి అరతులము ఇయ్యవలెను. ఆ తులము యిరువది చిన్నములు. ఆ అరతులము యెహోవాకు ప్రతిష్ఠార్పణ. 14 ఇరువది సంవత్సరములు గాని అంతకంటె యెక్కువ వయస్సు గాని గలవారై లెక్కింపబడినవారిలో చేరు ప్రతివాడును యెహోవాకు అర్పణ నియ్యవలెను. 15 అది మీ ప్రాణములకు పరిక్రయధనముగా నుండునట్లు యెహోవాకు అర్పణ ఇచ్చునప్పుడు ధనవంతుడు అర తులముకంటె ఎక్కువ ఇయ్య కూడదు. బీదవాడు తక్కువ ఇయ్యకూడదు. 16 నీవు ఇశ్రాయేలీయుల యొద్దనుండి ప్రాయశ్చిత్తార్థమై వెండి తీసికొని ప్రత్యక్షపు గుడారము యొక్క సేవనిమిత్తము దాని నియమింపవలెను. మీకు ప్రాయశ్చిత్తము కలుగునట్లు అది యెహోవా సన్నిధిని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండును.

***The ransom of souls.*** 30:11 And the LORD spake unto Moses, saying, 30:12 When thou takest the sum of the children of Israel after their number, then shall they give every man a ransom for his soul unto the LORD, when thou numberest them; that there be no plague among them, when *thou* numberest them. 30:13 This they shall give, every one that passeth among them that are numbered, half a shekel after the shekel of the sanctuary: (a shekel *is* twenty gerahs:) an half shekel *shall be* the offering of the LORD. 30:14 Every one that passeth among them that are numbered, from twenty years old and above, shall give an offering

unto the LORD. 30:15 The rich shall not give more, and the poor shall not give less than half a shekel, when *they* give an offering unto the LORD, to make an atonement for your souls. 30:16 And thou shalt take the atonement money of the children of Israel, and shalt appoint it for the service of the tabernacle of the congregation; that it may be a memorial unto the children of Israel before the LORD, to make an atonement for your souls.

## కడుగుకొనుటకు ఇత్తడి గంగాళము

17 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను – కడుగుకొనుటకు నీవు ఇత్తడితో దానికొక గంగాళమును ఇత్తడి పీటను చేసి 18 ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు నడుమ దానిని ఉంచి నీళ్లతో నింపవలెను. 19 ఆ నీళ్లతో అహరోనును అతని కుమారులును తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను. 20 వారు ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లునప్పుడును సేవచేసి యెహోవాకు హోమధూపము నర్పించుటకు బలిపీఠము నొద్దకు వచ్చునప్పుడును తాము చావక యుండునట్లు నీళ్లతో కడుగుకొనవలెను. 21 తాము చావక యుండునట్లు తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను. అది వారికి, అనగా అతనికిని అతని సంతతికిని వారి తరతరములకు నిత్యమైన కట్టడగా నుండును. 22 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు ముఖ్యమైన సుగంధ సంభారములలో 23 పరిశుద్ధస్థల సంబంధమైన తులము చొప్పున, అచ్చమైన గోపరసము ఐదువందల తులములును సుగంధముగల లవంగిపట్ట సగము, అనగా రెండు వందల ఏబది తులముల యెత్తును

***The brazen laver.*** 30:17 And the LORD spake unto Moses, saying, 30:18 Thou shalt also make a laver *of* brass, and his foot *also of* brass, to wash *withal:* and thou shalt put it between the tabernacle of the congregation and the altar, and thou shalt put water therein. 30:19 For Aaron and his sons shall wash their hands and their feet thereat: 30:20 When they go into the tabernacle of the congregation, they shall wash with water, that they die not; or when they come near to the altar to minister, to burn offering made by fire unto the LORD: 30:21 So they shall wash their hands and their feet, that they die not: and it shall be a statute for ever to them, *even* to him and to his seed throughout their generations. 30:22 Moreover the LORD spake unto Moses, saying, 30:23 Take thou also unto thee principal spices, of pure myrrh five hundred *shekels,* and of sweet cinnamon half so much, *even* two hundred and fifty *shekels,* and of sweet calamus two hundred and fifty *shekels,*

## ప్రతిష్ఠాభిషేక తైలము – సుగంధ ధూపసంభారము

24 నిమ్మగడ్డి నూనె రెండువందల ఏబది తులముల యెత్తును, లవంగిపట్ట ఐదువందల తులములను ఒలీవ నూనె సంభారమును మూడు పళ్లును తీసికొనిదీ 25 వాటిని ప్రతిష్ఠాభిషేక తైలము, అనగా సుగంధద్రవ్యమేళకుని పనియైన పరిమళ సంభారముగా చేయవలెను. అది ప్రతిష్ఠాభిషేక తైలమగును. 26 ఆ తైలముతో నీవు సాక్ష్యపు గుడారమును సాక్ష్యపు మందసమును 27 బల్లను దాని ఉపకరణములన్నిటినిదీపవృక్షమును దాని ఉపకరణములను ధూపవేదికను 28 దహన బలిపీఠమును దాని ఉపకరణములన్నిటిని గంగాళమును దాని పీటను అభిషేకించి 29 అవి అతి పరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. 30 మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింప వలెను31 మరియు నీవు ఇశ్రాయేలీయులతో – ఇది మీ తరములకు నాకు ప్రతిష్ఠాభిషేక తైలమై యుండవలెను; 32 దానిని నరశరీరము మీద పోయకూడదు; దాని మేళనము చొప్పున దానివంటి దేనినైనను చేయకూడదు. అది ప్రతిష్ఠితమైనది, అది మీకు ప్రతిష్ఠితమైనదిగా నుండవలెను. 33 దానివంటిది కలుపువాడును అన్యునిమీద దానిని పోయువాడును తన ప్రజలలో నుండి కొట్టివేయ బడవలెనని చెప్పుము. 34 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు పరిమళ ద్రవ్యములను, అనగా జటామాంసి గోపిచందనము గంధపుచెక్క అను ఈ పరిమళ ద్రవ్యములను స్వచ్ఛమైన సాంబ్రాణిని సమభాగములుగా తీసికొని 35 వాటితో ధూపద్రవ్యమును చేయ వలెను; అది సుగంధ ద్రవ్యమేళకుని పనిచొప్పున కలపబడి, ఉప్పుగలదియు స్వచ్ఛమైనదియు పరిశుద్ధమైనదియునైన సుగంధ ధూపసంభారము. 36 దానిలో కొంచెము పొడిచేసి నేను నిన్ను కలిసికొను ప్రత్యక్షపు గుడారములోని సాక్ష్యపు మందసము నెదుట దాని నుంచవలెను. అది మీకు అతి పరిశుద్ధముగా ఉండవలెను. 37 నీవు చేయవలసిన ఆ ధూపద్రవ్యమును దాని మేళనము చొప్పున మీ నిమిత్తము మీరు చేసికొనకూడదు. అది యెహోవాకు ప్రతిష్ఠితమైనదిగా ఎంచవలెను. 38 దాని వాసన చూచుటకు దానివంటిది చేయు వాడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును.

***he holy anointing oil, The perfume.*** 30:24 And of cassia five hundred *shekels,* after the shekel of the sanctuary, and of oil olive an hin: 30:25 And thou shalt make it an oil of holy ointment, an ointment compound after the art of the apothecary: it shall be an holy anointing oil. 30:26 And thou shalt anoint the tabernacle of the congregation therewith, and the ark of the testimony, 30:27 And the table and all his vessels, and the candlestick and his vessels, and the altar of incense, 30:28 And the altar of burnt offering with all his vessels, and the laver and his foot. 30:29 And thou shalt sanctify them, that they may be most holy: whatsoever toucheth them shall be holy. 30:30 And thou shalt anoint Aaron and his sons, and consecrate them, that *they* may minister unto me in the priest's office. 30:31 And thou shalt speak unto the children of Israel, saying, This shall be an holy anointing oil unto me throughout your generations. 30:32 Upon man's flesh shall it not be poured, neither shall ye make *any*

*other* like it, after the composition of it: it *is* holy, *and* it shall be holy unto you. 30:33 Whosoever compoundeth *any* like it, or whosoever putteth *any* of it upon a stranger, shall even be cut off from his people. 30:34 And the LORD said unto Moses, Take unto thee sweet spices, stacte, and onycha, and galbanum; *these* sweet spices with pure frankincense: of each shall there be a like *weight:* 30:35 And thou shalt make it a perfume, a confection after the art of the apothecary, tempered together, pure *and* holy: 30:36 And thou shalt beat *some* of it very small, and put of it before the testimony in the tabernacle of the congregation, where I will meet with thee: it shall be unto you most holy. 30:37 And *as for* the perfume which thou shalt make, ye shall not make to yourselves according to the composition thereof: it shall be unto thee holy for the LORD. 30:38 Whosoever shall make like unto that, to smell thereto, shall even be cut off from his people.